ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
శనివారం 18 ఏప్రిల్ 2026

### పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ముఖ్యఅతిథిగా

## పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు

### మలగారి సత్యనారాయణ ఆధ్వర్యంలో

### చైత్రమాసం అమావాస్య శుక్రవారం పూజలు



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని 12వ వార్డు పెద్ద జానంపేట పోచమ్మ దేవాలయంలో చైత్రమాసం అమావాస్య శుక్రవారం పురస్కరించుకొని ఘనంగా పూజలు నిర్వహించారు. పట్టణంలోని ప్రజలందరిపై అమ్మవారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ప్రజలు సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని పట్టణ మున్సిపాలిటీ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్ కోరారు.ముఖ్య అతిథులను సత్యనారాయణ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో 12వ వార్డ్ కౌన్సిలర్ కళ్యాణ్ కార్ దిలీప్ కుమార్,మలగారి సత్యనారాయణ,20 వార్డ్ కౌన్సిలర్ పిన్నమోని గోపాల్, గంద్రాతి శివయ్య,గంద్రాతి రాజయ్య,మహాదేవపూర్ మాజీ సర్పంచ్ రాజిరెడ్డి,నాయకులు అభిలాష్,జానంపేట నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పి.సంతోష్,పి.సురేష్,వి.రవి, కృష్ణ,రమేష్,పూజారి ఉమాపతి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ నడికుడ అనిత రఘునాథ్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం



**షాద్ నగర్,(ప్రజావినికిడి):** మున్సిపాలిటీలోని 22వ వార్డులో గల కట్ట మైసమ్మ ఆలయంలో కౌన్సిలర్ అనిత నడికుడ రఘునాథ యాదవ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్,మాజీ కౌన్సిలర్ ఆలుగడ్డ పుష్పమ్మ ,మాజీ వార్డ్ సభ్యులు చిపిరి రవి యాదవ్,ఆలయ కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, అన్నదానం మహాదానం అని ఈ అన్న దానం కార్యక్రమాన్ని నిర్వహించిన కౌన్సిలర్ నడి కూడా రఘునాథ అనిత యాదవ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వారి కుటుంబాన్ని కట్ట మైసమ్మ చల్లగా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో నడికుడ అశోక్ యాదవ్,రోమియో రమేష్,నడికుడ రవి యాదవ్,నడికూడ విఠల్ యాదవ్,కుమార్ యాదవ్,నడికుడ మహేందర్,రాఘవేందర్, సురేష్,మహిళా నాయకులు నడికుడ శోభ,మంగమ్మ, బొర్రా నర్సమ్మ, భారీ ఎత్తున మహిళలు పురుషులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘం నేత ముసుగులో అక్రమ దందా

### ఆకాష్ నాయక్ ఉదంతంపై అయోధ్య శ్రీనివాస్ ఆగ్రహం



**షాద్‌నగర్, (ప్రజావినికిడి):** విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్నామని చెబుతూనే, పేదల నోటి కాడి కూడును అక్రమంగా తరలిస్తూ దొరికిపోయిన ఏఐఎస్ఎఫ్ నేత ఆకాష్ నాయక్ ఉదంతాన్ని లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) యూత్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అయోధ్య శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం జిల్లేడు చౌదరిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో 25 క్వింటాళ్ల రేషన్ బియ్యంతో ఆకాష్ నాయక్ వాహనం పట్టుబడటంపై ఆయన స్పందిస్తూ.. విద్యార్థి సంఘం నాయకుడి పేరుతో చలామణి అవుతూ ఇలాంటి అక్రమాలకు పాల్పడటం సిగ్గుచేటని మండిపడ్డారు. విద్యార్థి సంఘం నాయకుడి పేరుతో చలామణి అవుతూ,పేదల నోటికాడి కూడును ఇతర రాష్ట్రాలకు అక్రమంగా తరలిస్తూ దొరికిపోయిన ఆకాష్ నాయక్ ఉదంతంపై లంబాడి హక్కుల పోరాట సమితి యూత్ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అయోధ్య శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతున్నామని చెబుతూనే, వెనుక ఇలాంటి అక్రమ దందాలకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. విద్యార్థి సంఘం ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడుతూ, ప్రజలకు నీతి వాక్యాలు చెప్పే ఇలాంటి వ్యక్తుల తీరు హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు.

ఈ అక్రమ రవాణా వ్యవహారంలో ఆకాష్ నాయక్ తో పాటు అతని సోదరుడు సంతోష్‌పై పోలీసులు కఠినమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేసి,చట్టపరంగా కఠినంగా శిక్షించాలని అయోధ్య శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ దందా వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారు,ఎప్పటి నుండి ఈ అక్రమ రవాణా సాగుతోంది అనే కోణంలో పోలీసులు సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. సమాజంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉండి ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించకూడదని ఆయన స్పష్టం చేశారు.

## కుల గణన నివేదిక ప్రకారం మాదిగల జనాభా శాతానికి తగినట్టుగా 10 నుండి 11% రిజర్వేషన్లు కేటాయించాలి



**షాద్ నగర్, (ప్రజావినికిడి):**
తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న ఏకైక కులం మాదిగలు మాత్రమే అని గత 12 సంవత్సరాలుగా మంద కృష్ణ మాదిగ చేస్తున్న ప్రకటన సత్యమని కుల గణన రిపోర్ట్ రుజువు చేసిందని, మా జనాభా 10% నుండి 11% ఉందని,ఎస్సీ వర్గీకరణలో కూడా మాకు అంతే వాటా కేటాయించాలని మంద కృష్ణ మాదిగ గతంలో లేవనెత్తిన ప్రశ్నలు సంపూర్ణ న్యాయమని కుల గణన రిపోర్ట్ తో స్పష్టం అయిందని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ అన్నారు.ఎమ్మార్పీఎస్ ఫరూఖ్ నగర్ మండల ఇంచార్జి నాగ భూషణ్ మాదిగ ఆద్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో పెంటనోళ్ళ నరసింహ మాదిగ,ఎం ఎస్ పి జాతీయ నాయకులు మద్దిలేటి మాదిగతో కలిసి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన నివేదికలో మాదిగల జనాభా 10.3% గా తేలిందని దానికి అనుగుణంగా ఎస్సీ వర్గీకరణలో 10 నుండి 11% రిజర్వేషన్లు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకువచ్చే సమయంలోనే 9% రిజర్వేషన్ వల్ల మాదిగలకు అన్యాయం జరుగుతుందని మంద కృష్ణ మాదిగ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళారు.అయినా రేవంత్ రెడ్డి ఆనాడు న్యాయం చేయలేకపోయారుఇప్పుడు వచ్చిన కుల గణన రిపోర్ట్ ద్వారా మాదిగల జనాభా శాతం గణంకాలతో సహా ఋజువైందని,ఇప్పుడైనా రేవంత్ రెడ్డి వైఖరిలో మార్పు తెచ్చుకొని న్యాయం చేస్తారని ఆశిస్తున్నాం అని అన్నారు.సందర్భం వచ్చినప్పుడు న్యాయం చేస్తామని మాట్లాడిన ముఖ్యమంత్రి ఆ సందర్భం ఇప్పుడు వచ్చిందని గుర్తించాలని అన్నారు.మంద కృష్ణ మాదిగ జనాభా ప్రకారం మాదిగలకు 11% శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే ముఖ్యమంత్రి మెప్పు కోసం కొంత జాతి ద్రోహులు మాదిగ మేధావుల ముసుగులో 9% రిజర్వేషన్లను స్వాగతించి తీరని అన్యాయం చేశారని అన్నారు.అలాంటి ద్రోహులకు కుల గణన రిపోర్ట్ చెంప పెట్టు లాంటిదని అన్నారు.మాదిగల జనాభా శాతానికి కన్న తక్కువ శాతం రిజర్వేషన్లు రావడాన్ని స్వాగతించిన ద్రోహులు ఇప్పుడు మాదిగ ప్రజలకు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు.కీలక ఘట్టంలో జాతికి వెన్నుపోటు పొడిచి తీరని ద్రోహం చేసిన వాళ్లకు జాతి గురించే మాట్లాడే నైతిక అర్హత లేదని అన్నారు.ద్రోహం ఎప్పటికైనా ఓడిపోతుందని సత్యమే ఎప్పటికైనా గెలిచి తీరుతుందని అన్నారు.జాతికి ద్రోహం చేసిన వాళ్లకు జాతి గురించి మాట్లాడే అర్హత ఇకపై లేదని అన్నారు.

ఇక ప్రభుత్వం బహిరంగపరిచిన కుల గణన రిపోర్ట్ లో జనాభాలో మాదిగలు ప్రథమ స్థానంలో ఉన్నట్లుగానే దినసరి కూలీ పని చేసుకునే వారిలో,అలాగే భూమి లేని నిరుపేదలు అత్యధికంగా ఉన్న వారిలో కూడా మాదిగలే ప్రథమ స్థానంలో ఉన్నారు.ఇది మాదిగల పేదరికాన్ని, సామాజిక వెనుకబాటుతనాన్ని సూచిస్తుందని అన్నారు.గత 80 ఏళ్ల కాలంలో మాదిగలలో ఉన్న పేదరికాన్ని తొలగించడానికి ఏ ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో పని చేయలేదని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలలో ఉన్న పేదరికాన్ని తొలగించడానికి తగిన సంక్షేమ పథకాల్ని ప్రవేశ పెట్టాలని,ప్రభుత్వ భూములను మాదిగలకు పంచాలని డిమాండ్ చేశారు.

అన్ని రకాల ప్రభుత్వరంగ నియామకాల్లో 11% వాటా మాదిగలకు కేటాయించాలని డిమాండ్ చేశారు.

అత్యధిక జనాభా కలిగిన మాదిగలు శాసనమండలి లో, లోక్ సభ లో,రాజ్యసభలో, నామినేటెడ్ పోస్టులో ఒక్కరు కూడా లేరని,ఈ అన్యాయానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని అన్నారు.

తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలు మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో బలమైన నిర్మాణాత్మక శక్తిగా ఎదగడానికి మరింత సంఘటితం కావాలని అన్నారు

ఈ కార్యక్రమంలో పెంట నోళ్ళ నరసింహ మాదిగ, మద్దిలేటి మాదిగ, ఎం ఎస్ పి జాతీయ నాయకులు, క్యాసరం శంకర్ రావు మాదిగ,కొత్తూరు రమేష్ మాదిగ, నాగ భూషణ్ మాదిగ,సింగధసరి నరేష్ మాదిగ,సింగధసరి రాజు మాదిగ,చిన్నగండు భాస్కర్ మాదిగ,ఎర్రోళ్ల సురేష్ మాదిగ చెన్నగల్ల శ్రావణ్ కుమార్ మాదిగ, రాము మాదిగ, బొబ్బిలిగామా పాండు మాదిగ, సంగెం శ్రీను,ఎర్ర వేణు,శేఖర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం తరలింపులో విద్యార్థి సంఘం నేత

### ఏఐఎస్ఎఫ్ ఆకాష్ నాయక్ పై కేసు నమోదు..

### ఆకాష్ నాయక్ పేర ఉన్న బులెరో వాహనంలో 25 క్వింటాళ్ల "రేషన్ బియ్యం" పట్టివేత

### ఆకాష్ సోదరుడు సంతోష్ చేత నిర్వాకం

### ఇతర రాష్ట్రాలకు రేషన్ తరలిస్తున్న వైనం








**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
విద్యార్థులకు సన్న బియ్యం సక్రమంగా అందడం లేదని.. నూకలు వస్తున్నాయని అరిచి గోల చేసే ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నేత ఆకాష్ నాయక్ పై అక్రమ రేషన్ బియ్యం తరలింపు కేసు నమోదయింది. తన పేరున ఉన్న బొలెరో వాహనాన్ని అతని సోదరుడు వాడుతున్నట్లు గుర్తించిన ఎస్వోటీ పోలీసులు 25 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్ చేయడంతో పాటు వారిపై కేసు నమోదు చేసిన సంఘటన జిల్లేడు చౌదరిగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది.

షాద్ నగర్ ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నేత ఆకాష్ నాయక్ పేరిట ఉన్న బొలెరో వాహనం నంబర్ టీజీ 07వి 4847 లో డ్రైవర్ పాత్లావత్ సంతోష్ రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు గ్రామస్తుల వద్ద కొనుగోలు చేసి వాటిని మహారాష్ట్రలు విక్రయించేందుకు తరలిస్తున్నారని పోలీసులు పేర్కొన్నారు.40 కేజీల రేషన్ బియ్యం 56 సంచులు మొత్తం ఇసోటి పోలీసులు స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించినట్టు తెలిపారు. అదేవిధంగా వీటికి సంబంధించి ఎలాంటి అనుమతులైన ఉన్నాయని పోలీసులు ప్రశ్నించగా ఎలాంటి అనుమతులు లేవని చెప్పడంతో పోలీసులు ఈ అక్రమ బియ్యాన్ని వెంటనే సిస్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.బొలెరో గూడ్స్ వాహనం డ్రైవర్ సంతోష్ ఆకాష్ నాయక్ కు సోదరుడు. అయితే విద్యార్థి సంఘం నాయకుడు ఆకాష్ నాయక్ ఈ అక్రమ రేషన్ బియ్యం రవాణా తరలింపు కేసులో చిక్కుకోవడంతో సంచలనం రేకర్తిస్తుంది. విద్యార్థుల హక్కుల కోసం, ఇతర ప్రజాప్రయోజనాల కోసం పోరాడే ఆకాష్ నాయక్ ఇలా రేషన్ బియ్యం అక్రమంగా తరలించే కేసులో బుక్ కావడంతో సంచలనం సృష్టిస్తోంది. పోలీసులు ఈ వ్యవహారం పై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటినుండి తరలిస్తున్నారు దీని వెనుక ఎవరెవరు ఉన్నారు అనేక కారణాలతో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు.

## పిఆర్సి ని జూన్ 2 లోపు ప్రకటించాలి

### ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన రంగారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ కే. రామారావు






**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, గెజిటెడ్ అధికారులు, ఉపాధ్యాయులు, కార్మికులు మరియు పెన్షనర్ల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలపై రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ (టి జిఈజెఎసి) సమరశంఖం పూరించింది. జిల్లాలోని అన్ని మండల, డివిజన్ అదేవిదంగా జిల్లా కేంద్రాలలో శుక్రవారంనాడు మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగ, ఉపాధ్యాయ , కార్మిక పెన్షనర్లు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.2వ పి.ఆర్.సి (పి అర్ సి ) కమిటీ వేసి 30 నెలలు గడుస్తున్నా నివేదిక రాకపోవడంపై నిరసన వ్యక్తం చేస్తూ,వెంటనే నివేదికను తెప్పించి 51% ఫిట్‌మెంట్‌తో జూన్ 2వ తేదీలోపు 2వ పి.ఆర్.సిని అమలు చేయాలి.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 13,000 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి.కొత్త ఎహెస్ (ఎంప్లాయిస్ హెల్త్ స్కీం) విధానాన్ని. వెంటనే అమల్లోకి తీసుకురావాలి. ఉద్యోగులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం నగదు రహిత చికిత్సను తక్షణమే అందుబాటులోకి తేవాలి. ప్రస్తుతం ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపి ఎస్)ను రద్దు చేసి,పాత పెన్షన్ విధానాన్ని (ఓపి ఎస్) పునరుద్ధరించాలి. ముఖ్యంగా 01/09/2004 కంటే ముందు నోటిఫికేషన్ ద్వారా నియామకమైన వారికి వెంటనే పాత పెన్షన్ వర్తింపజేయాలి.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 15.25 లక్షల ఉద్యోగుల,పెన్షనర్ల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని,ఈ 4 ప్రధాన డిమాండ్లతో పాటు ఇతర 64 పెండింగ్ అంశాలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా ఉద్యోగుల జెఎసి విజ్ఞప్తి చేస్తోంది. లేని పక్షంలో తదుపరి కార్యాచరణ ప్రకటించబడుతుందని తెలియజేశారు. తదనంతరం టిజిఈజెఎసి నాయకులు జిల్లా కలెక్టర్ ను కలిసి మెమోరాండం సమర్పించి ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉద్యోగ జేఏసీ కన్వీనర్ డా కే రామారావు,శ్రీనేష్ కుమార్ నోరి, మహేందర్ రెడ్డి,ప్రవీణ్,గోపాల్ నాయక్, పూర్ణచందర్, శాంతి,సైదమ్మ, రాకేష్,యశ్వంత్, అనిత,అలివేలు, రమేష్, వెంకటస్వామి, రంగయ్య, మసూద్ అలీ, నరసింహ, విశ్వనాథం, సుధాకర్, నరసయ్య, గాలయ్య, శ్రీనివాస్, చంద్రశేఖర్,జీవన్, కృష్ణారెడ్డి, జగన్మోహన్, రాఘవేందర్,శేఖర్ రెడ్డి,పాండు, యాదగిరి, రాములు,రాజు, బాలకృష్ణ, గోవర్ధనాచారి, చంద్రయ్య, లక్ష్మయ్య,దేవిడ్, మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రారంభమైన 2026-27 అడ్మిషన్లు





**ఉప్పల్,(ప్రజావినికిడి):**
హైదరాబాద్ ఉప్పల్ లోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం అడ్మిషన్లు మొదలయ్యాయనీ ఆసక్తి గల విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,డిగ్రీ ఆన్ లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) నోటిఫికేషన్ విడుదల అయ్యిందని,దోస్త్ షెడ్యూల్ లో ప్రకటించబడినట్లుగా అడ్మిషన్లు జరుగుతాయని అన్నారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఉప్పల్ పరిసర ప్రాంత విద్యార్థులు డిగ్రీ ప్రవేశాల కోసం దోస్త్ పోర్టల్ ద్వారా ఈ నెల 15 నుండి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.దోస్త్ అడ్మిషన్ల ప్రక్రియ మూడు విడతల్లో నిర్వహించనున్నట్లు,ఏప్రిల్ 15 నుంచి రిజిస్ట్రేషన్ ప్రారంభమై జూన్ చివరి నాటికి పూర్తవుతుందని మూడు విడతల సీట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత,ఆన్ లైన్ ద్వారా సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన విద్యార్థులు జూన్ 20 నుంచి జూన్ 27 మధ్య కళాశాలో రిపోర్ట్ చేయాల్సి ఉంటుందని అన్నారు.జూన్ 29, 30 తేదీల్లో కొత్తగా చేరిన విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించనున్నామనీ,జూలై 1 నుండి మొదటి సెమిస్టర్ తరగతులు అధికారికంగా ప్రారంభం కానున్నాయని అన్నారు.ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలో బీఏ, బి.కామ్,బి.ఎస్సీ ఎంపిసి ఎంసిసి బిజెడ్సి బిజెడ్సిఎస్ వంటి కోర్సు లతో పాటు జర్నలిజం, సోషియాలజీ, సైకాలజీ,జాగ్రఫీ వంటి మూక్స్ కోర్సులలో కూడా అడ్మిషన్లు ఉన్నాయని దోస్త్ సమన్వయ కర్త జె.విశ్వనాథ్ కుమార్ తెలిపారు . ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు డిగ్రీలోకి ప్రవేశాల కోసం తమ హాల్ టికెట్ నంబర్ తో వెబ్ సైట్ **https://dost.cgg.gov.in** ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇంటర్ మార్కులు, రిజర్వేషన్ల ఆధారంగా డిగ్రీలో దోస్త్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారని అన్నారు . కళాశాలకి సంబంధించిన మరిన్ని వివరాల కోసం దోస్త్ సహాయకులు సూర్య దీప్తారెడ్డి 8985927019, దోస్త్ సమన్వయ కర్త విశ్వనాథ్ కుమార్ 8686939844, ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ 9440476739 లను ఫోన్ ద్వారా సంప్రదించవచ్చని పేర్కొన్నారు .

## దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న డిమాండ్ల సాధనే...

# ఉద్యోగుల జేఏసీ ప్రధాన ఎజెండా

**న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలి. -ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసమే ఈ కార్యాచరణ.**

**ఈ క్రమంలోనే మండల,డివిజన్ కేంద్రాలలో వినతులు.**

**తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్ & పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి, సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్..**



**హైదరాబాద్, ఏప్రిల్ 17,(ప్రజా వినికిడి):**
ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల సాధనే తమ ప్రధాన ఎజెండా అని తెలంగాణ ఎంప్లాయిస్, టీచర్స్ & పెన్షనర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి,సెక్రటరీ జనరల్ వొడ్నాల రాజశేఖర్ తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం పై వత్తిడి తీసుకువస్తామన్నారు.ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మధ్యాహ్నంటీజీఈ జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ లోని భాగస్వామ్య ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హైదరాబాద్ ఆర్డీఓ కె.రామకృష్ణ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన సమస్యలను ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలనే లక్ష్యంతోనే జేఏసీ ఆధ్వర్యంలో ఈ కార్యచరణకు పూనుకున్నామన్నారు.ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా మండల,డివిజన్ కేంద్రాలలో టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రాలను సమర్పించాలని నిర్ణయించడం జరుగిందని తెలిపారు.గతంలో ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లిన అనేక సమస్యలలో కొన్నింటిని ప్రభుత్వం పరిష్కరించినప్పటికీ,దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంలో తీవ్ర జాప్యం జరుగుతోందన్నారు.ప్రభుత్వం ప్రధానంగా జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు చేయాలన్నారు. అలాగే రిటైర్డ్ ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయడం తో పాటు హెల్త్ కార్డులను తక్షణమే అమలు చేయాలన్నారు. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలని2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నోటిఫికేషన్ ఇచ్చి ఆ తర్వాత నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలన్నారు. పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను కూడా విడుదల చేయాలన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు లచ్చిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ భాగస్వామ్య ఉద్యోగ సంఘాల ప్రతినిధులు హన్మంతరావు, నిర్మల,దర్శన్ గౌడ్,కుమార్, ఉపేందర్ రావు, చంద్రశేఖర్ గౌడ్, హబీబ్ మియా, కృపాకర్ రెడ్డి, మొయినుద్దీన్, సీహెచ్ లక్ష్మయ్య, రాములు,రమేష్ పాక,రవి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జైశ్రీరామ్ సేవా సమితి అధ్యక్షులు ఠాగూర్ ఉపేంద్ర సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం





**కొత్తపేట,ఏప్రిల్, 17,(ప్రజావినికిడి):**
జైశ్రీరామ్ సేవాసమితి అధ్యక్షులు ఠాగూర్ ఉపేంద్ర సింగ్ చౌహాన్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని మోహన్ నగర్ లో శుక్రవారం నాడు అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, అన్నదానం మహాదానం అని ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని అభినందించారు. సమాజంలో సేవ భావం పెంపొందించేందుకు ఈ తరహా కార్యక్రమాలు ఎంతో అవసరం అని తెలిపారు.ఈ సందర్భంగా అధ్యక్షులు ఠాగూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ,గత మూడు సంవత్సరాల నుండి ఇక్కడ అన్నదానం నిర్వహిస్తున్నామని అన్నారు. అమావాస్య రోజు అన్నదానం చేస్తే ఎంతో మంచిదని పుణ్యమని ఈ విధంగా పెద్దల మాటలు ఆచరించి ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. దాదాపుగా ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 600 మందికి పైగా పాల్గొన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి భరత్, సంగ్రామ్,సాయి, శేఖర్,రింకు గౌర్, వీరేష్, సురేందర్ ప్రసాద్,తనుష్ సింగ్, చైతన్య బాయ్,భవాని, యాదమ్మ, బిజెపి నాయకులు స్థానిక కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లోక్ సభలో మహిళా బిల్లు వీగిపోవడానికి పూర్తి బాధ్యత బీజేపీదే: కేటీఆర్

**ఏప్రిల్, 17,(ప్రజావినికిడి):**
ఇప్పటికైనా డీలిమిటేషన్‌తో సంబంధం లేకుండా మహిళా రిజర్వేషన్ బిల్లు తేవాలని సూచన
లోక్ సభలో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. బీజేపీ పన్నిన కుటిల రాజకీయాల వల్లే దేశంలోని మహిళా లోకానికి దక్కాల్సిన రిజర్వేషన్లు వెంటనే దక్కకుండా పోయాయని మండిపడ్డారు.
బీఆర్ఎస్ సహా దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు పలికినప్పటికీ, బీజేపీ కావాలనే డీలిమిటేషన్ పేరుతో చిక్కుముళ్లు తెచ్చిపెట్టి బిల్లు విఫలమయ్యేలా చేసిందని ఆరోపించారు. మహిళా సాధికారతపై బీజేపీకి ఉన్న చిత్తశుద్ధి నేటి పరిణామాలతో తేలిపోయిందని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును అనవసరంగా నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంతో ముడిపెట్టడం వల్లే ఈ దుస్థితి వచ్చిందని మండిపడ్డారు.ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లతోనే మహిళా రిజర్వేషన్లను అమలు చేసి ఉంటే ఎటువంటి సమస్య వచ్చేది కాదని, కానీ మహిళల రిజర్వేషన్ల అంశాన్ని ముడిపెట్టి దేశ మహిళల భుజాల మీద నుంచి దక్షిణాది రాష్ట్రాల గొంతు కోయాలని బీజేపీ చూసిందని ఆరోపించారు.

# బతికున్నోడిని చంపేశారు..

# ఉన్న భూమిని దోచేశారు..

**ఎలికట్ట శివారులో భూ దోపిడీ..**

**నిరుపేద రైతు నుంచి అక్రమంగా లాక్కున్న వైనం..**

**తమ భూమి ఇవ్వకుంటే ఆత్మహత్య చేసుకుంటామంటున్న రైతు కుటుంబం..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
నిరుపేద రైతు.. ఉన్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడుపుతున్నాడు.. అలాంటి రైతు భూమి మీద ఒక అక్రమార్కుడి కన్ను పడింది..ఆ భూమిని కబ్జా చేసుకొని అది తనదేనంటూ దబాయించాడు.. కాళ్ళ వేళ్ళబడిన ఇవ్వను పో అంటూ బెదిరిస్తున్నాడు.. దీనితో బాధితులు తమ భూమి తమకు ఇవ్వాలి అంటూ మొరపెట్టుకుంటున్నారు.ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామ పరిధిలో అదే గ్రామానికి చెందిన మైస బాలయ్య అనే రైతు పేరు మీద సర్వేనెంబర్ 483,484లో 2ఎకరాలకు పైగా పైగా భూమి ఉంది. ఈ రైతు బతకడానికి ఆ భూమి మాత్రమే ఆధారం.అయితే ఈ రైతు బ్రతికి ఉన్నప్పటికీ చనిపోయాడని నమ్మించి,దొంగ కాగితాలు సృష్టించి తమ భూమిని కబ్జా చేసుకున్నారు అనేది రైతు ఆరోపణ.ఎప్పుడు తమ భూమి కోసం వెళితే బెదిరింపులకు పాల్పడుతున్నారని మైస బాలయ్య, ఆయన కుమారుడు శ్రీకాంత్ లు వెల్లడించారు. దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని, తమకు న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటామని ఆయన హెచ్చరించారు. తమ భూమి తమకు కబ్జాదారుల నుంచి విడిపించి ఇప్పించాలని ఈ నిరుపేద రైతు కోరుతున్నాడు..

## మండలంలో డయాలసిస్ సెంటర్ స్థల పరిశీలన





**వాజేడు,(ప్రజావినికిడి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు,జిల్లా ఆస్పత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ జగదీష్, కిడ్నీ డయాలసిస్ సెంటర్ వాజేడు మండలంలో నిర్వహించుటకు అనువైన స్థలము ఉందా లేదా పరిశీలించుటకు ఆకస్మికంగా పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం జరిగినది ఆరోగ్య కేంద్రంలోని అన్ని కార్యక్రమాలు ఏ విధంగా అమలవుతున్నాయి పర్యవేక్షించారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు తీరుని కార్యక్రమాలు సరిగా జరుగుతున్నాయా లేదా తగు సూచనలు సలహాలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.


# అంబర్పేట్ లో ఘనంగా ఎంవీఎస్ ఫ్యాషన్ బోటిక్ ప్రారంభోత్సవం





**అంబర్పేట్,ఏప్రిల్, 17,(ప్రజావినికిడి):**
అంబర్పేట్ లోని మహంకాళి టెంపుల్ సమీపంలో ఎంవీఎస్ ఫ్యాషన్ బోటిక్ ఘనంగా ప్రారంభోత్సవం జరిగింది.ఈ సందర్భంగా నిర్వాహకులు సాయి కిరణ్, స్రవంతి, మాట్లాడుతూ,మా వద్ద మంచి క్వాలిటీతో చీరలు, కార్ట్ సెట్స్ ఫ్యాన్సీ వేర్,పార్టీవేర్, కుర్తిస్,లంగాలు అందుబాటు ధరల్లో లభిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రకటించామని అన్నారు.ఇది తమ రెండవ బ్రాంచ్ అని ఇంకొకటి బోడుప్పల్ లో ఉందని తెలిపారు. కావున అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# బైపిసి మొదటి సంవత్సరంలో స్టేట్ ఫస్ట్ సాధించిన పిడమర్తి అష్మిత




**హైదరాబాద్,(ప్రజావినికిడి):**
చిక్కడపల్లిలోని న్యూ ఎరా జూనియర్ కాలేజ్ లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి చదువుకుంటున్న పిడమర్తి అజయ్ కుమార్,గీత దంపతుల కుమార్తె పి. అష్మిత ఇటీవల వెలువడిన పరీక్ష ఫలితాల్లో 440 మార్కులకు గాను 438 మార్కులు సాధించి స్టేట్ ఫస్ట్ గా నిలిచింది. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పి. అష్మితను పుష్పగుచ్ఛాలతో సన్మానించి బాణసంచాలతో వేడుకగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆమెకు అభినందనలు తెలుపుతూ ఇలాగే కష్టపడి మంచి మార్కులు తెచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అష్మిత స్టేట్ ఫస్ట్ ర్యాంకు రావడం మాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. చదువు పట్ల అష్మితను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు.